# ఇదీ సుపరిపాలన

## 51 నెలల కె.సి.ఆర్ ప్రభుత్వం



వనం జ్వాలా నరసింహారావు

**ఇదీ సుపరిపాలన:** 51 నెలల కేసీఆర్ ప్రభుత్వం

**వనం జ్వాలా నరసింహారావు**

First Edition: 2016
Revised Second Edition: October 2018

© Author
Vanam Jwala Narasimha Rao

Address:
Flat no 502, Vasavi Bhuvana Apts
Srinagar Colony, Yellareddyguda
Hyderabad.500073
Ph: 8008137012,  9849103359

For copies contact:
Jyothivalaboju
8096310140

Copies: 1000
Book Price: `500, $ 15

Book Publishing Works:
JV Publications
Jyothivalaboju@gmail.com

DTP & Typesetting
Srinivas
Ph: 9908955055

Printed at
Karshak Art Printers,
Vidyanagar, Hyderabad-44

# వాగ్దానాల అమలు దిశగా-1

ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంలో అంతిమ ఘట్టంగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకత్వంలో గత పదమూడు సంవత్సరాల ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చొరవతో, మహోద్యమానికి సారధ్యం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వ నేపధ్యంలో, 29 వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్ర ప్రప్రధమ ముఖ్యమంత్రిగా నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు చంద్రశేఖర్‌రావు జూన్ 2, 2014 న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం జరిగిన అల్పాహార విందు కార్యక్రమంలో, తనకు, తన సహచర మంత్రులకు ఉద్దేశించిన ప్రత్యేక షామియానాలోకి కాకుండా, పలువురుండే ఇతర ఆహ్వానితుల మధ్యలోకి వెళ్ళి అందరినీ పేరు-పేరున పరామర్శించారు కేసీఆర్. ఆ మరుక్షణం నుంచే, టీఆరెస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న వాగ్దానాల అమలు దిశగా, రాష్ట్రంలో స్వపరిపాలన సుపరిపాలనగా వుండాలన్న తలంపుతో, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా, తన ప్రభుత్వ భవిష్యత్ కార్యక్రమాన్ని-ప్రణాళికను వివరించే పనిలో నిమగ్నమయ్యారు ముఖ్యమంత్రి. ఆ రోజు పరేడ్ మైదానంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా ఆయన చేసిన తొలి ప్రసంగంలోనే కేసీఆర్ ఆలోచనలు, నిబద్ధత, వడివడిగా వాగ్దానాల అమలు చేయాలన్న తలంపు, బహిర్గతమైనాయి.

"ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం" అని కేసీఆర్ తన తొలి ప్రసంగంలో స్పష్టంగా ప్రకటించారు. రాజకీయ అవినీతిని కూకటి వేళ్లతో పెకలించి వేస్తాం అని; సంక్షేమ పథకాలన్నీ అవినీతి రహితంగా, పారదర్శకంగా అమలు చేస్తామని; తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం కేంద్రంతోపాటు పొరుగు రాష్ట్రాలతో నూ సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. తెలంగాణ అభ్యుదయం, అభివృద్ధి, బాగుపై ప్రజలు కోటి ఆశలతో ఉన్నారని గుర్తు చేస్తూ, తదనుగుణంగానే ప్రజా సమస్యల పరిష్కారమే కేంద్ర బిందువుగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ పాలన కూడా ఉద్యమ పథంలోనే ఉంటుందని, ఇతర రాష్ట్రాలు చూసి నేర్చుకునేలా, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి తలమానికమయ్యేలా పాలన అందిస్తామని,

# వాగ్దానాల అమలు దిశగా–2

*– పొత్తూరి వెంకటేశ్వరరావు*

తెలంగాణ అభివృద్ధికి, ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాల అమలుకు, రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి–సంక్షేమానికి, మోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వ సహాయం చాలా అవసరమని భావించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ప్రధానిని కలిసేందుకు, బాధ్యతలు చేపట్టిన మొదటి వారంలోనే, తన పార్టీ ఎంపీలతో కలిసి ఢిల్లీ వెళ్లారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రధాన మంత్రి మోడీని కోరిన సీఎం కేసీఆర్, రెండు రాష్ట్రాలను సమదృష్టితో చూడాలని, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని, పోలవరంపై ముఖ్యమంత్రులతో చర్చించాలని, ఆయనకు తెలియచేశారు. తెలంగాణ సమస్యలతో పాటు రాష్ట్రాభివృద్ధి విషయాన్ని కూడా నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం ఏది ఇచ్చినా, తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సమ న్యాయంతో ఇవ్వాలని, రెండు రాష్ట్రాలను సమ దృష్టితో చూడాలని ప్రధానికి సూచించారు. పనిలో పనిగా, పోలవరంను వ్యతిరేకిస్తామని కూడా ప్రధాని మోడీకి స్పష్టంగా తెలియచేశారు కేసీఆర్. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్రం చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరంపై కేంద్రం తొందరపడడం సరికాదని, పోలవరానికి ప్రత్యామ్నాయాలున్నాయని మోడీకి చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీతో పాటు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కూడా కోరారు ముఖ్యమంత్రి.

వాగ్దానాల అమలు దిశగా, ఇతర అంశాల విషయానికొస్తే, రాష్ట్రంలో సుస్థిర వ్యవసాయ మిషన్‌ను అమలు పర్చడానికి, ఒక రాష్ట్ర స్థాయి కమిటీని నియమించింది ప్రభుత్వం. గ్రామీణ ప్రాంతాలలో తాగు నీరు, రహదారులు, ఇతర రకాల మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే ప్రయత్నంలో వుంది ప్రభుత్వం. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు సంబంధించి మాస్టర్‌ప్లాన్ రూపొందించే దిశగా చర్యలు చేపట్టింది. వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి జరుపుతున్న సమీక్షా సమావేశాల్లో భాగంగా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షించారు. ఈ సమీక్షల పర్యవసానంగా, ప్రతిష్టాత్మక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్ మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) అమలుకు

# నవ్య తెలంగాణ పథ నిర్దేశకుడు కేసీఆర్

దూరదృష్టి అనేది తెలంగాణ సీఎంకున్న అత్యంత ముఖ్య లక్షణాల్లో ఒకటి. ఇచ్చిన మాటకు ఆయన కట్టుబడతారు. చెప్పింది తప్పకుండా చేస్తారు. ఆయన ప్రారంభించిన ప్రతీ పథకంలోనూ, చేసిన ప్రతి వాగ్దానంలోనూ దీన్ని మనం చూడవచ్చు.

భారతదేశంలో నూతన, 29వ రాష్ట్రంగా తెలంగాణ 2014 జూన్ 2న ఆవిర్భవించింది. రాష్ట్ర శాసనసభలో అధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని ఏర్పర్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర్‌రావు అధికార పగ్గాలు చేపట్టారు. నేటితో (02-06-2015) రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. వివక్షత, అన్యాయాలపై దశాబ్దాలపాటు ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. దీనికి అనుగుణంగానే సీఎం కేసీఆర్ తన ఎన్నికల హామీలను నెరవేర్చడానికి, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ అనే అంతిమ లక్ష్యం వైపునకు తీసుకెళ్లడానికి నడుం కట్టారు. మొదలెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గత ఏడాది కాలంగా నిబద్ధతతో అమలు చేస్తూ వస్తున్నారు. వీటిని కేసీఆర్ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, నిర్దిష్ట కార్యాచరణకు పూనుకున్నారు.

పాలనా పరంగా సీఎం చేసే సమీక్షలు కొద్ది మంది అధికారులకు, సంబంధిత మంత్రికి, మాత్రమే పరిమితం కావు. క్షేత్రస్థాయి అధికారులను కూడా ఆ సమీక్షలో భాగం చేస్తారాయన. ఈ క్రమంలో ఆయన ఎంఆర్వోలు, ఎండిఓలు, అటవీ రేంజ్ అధికారులు, జూనియర్ ఇంజనీర్లు వంటివారిని ఆయన చర్చల్లో భాగం చేస్తారు. క్షేత్రస్థాయిలో ఈ అధికారులతో నేరుగా సంబంధం పెట్టుకోవడం ద్వారా అన్ని కార్యక్రమాలు, ప్రాజెక్టులు, పథకాల అమలులో వారు కూడా నిబద్ధంగా పనిచేసే వాతావరణాన్ని సిఎం కల్పిస్తారు. ఈ ఏడాది ఎప్రిల్ లో జరిపిన కలెక్టర్ల సదస్సును కేసీఆర్ పాలనా శైలికి ఉత్తమ ఉదాహరణగా చూపవచ్చు. ఈ సదస్సులో గతంలో వలే కాకుండా జిల్లా స్థాయి అధికారులందరూ చర్చల్లో పాల్గొన్నారు. వీరినుంచి పలు విలువైన సూచనలు రాబట్టారు. దీంతో ఏరకమైన పొరుగు సేవలతో పని లేకుండా ప్రభుత్వ సిబ్బంది ద్వారానే మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్, హరితహారం, సాగునీటి ప్రాజెక్టుల వంటి కార్యక్రమాలు అమలు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు.

# ఏడాది పాలనలో బంగారు తెలంగాణకు బలమైన పునాది

భారతదేశపు నూతన రాష్ట్రంగా, 29వ రాష్ట్రంగా, జూన్ 2, 2014 న ఆవిర్భవించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తోంది. జూన్ 2, 2015 న ఆవిర్భావ వేడుకలు జరుపుకునేందుకు సన్నిద్ధమౌతోంది. దశాబ్దాల పాటు జరిపిన పోరాట ఫలితంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఎదిరించి ఉద్యమాలు జరిగిన నేపధ్యంలో ఏర్పాటైంది తెలంగాణ. ప్రస్తుతం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం ఈ రూపంలో గతంలో ఎన్నడూ లేనందున దాన్ని పూర్తిగా కొత్త రాష్ట్రంగానే చూడాల్సిన అవసరం వుంది. ఒక చారిత్రక ఆరంభం ఈ రాష్ట్రంలో జరగాల్సిన అవసరం కూడా వుంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడానికి చేయాల్సిందెంతో వుంది. దీనికి అనుగుణంగానే, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, ఒకవైపు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేస్తూనే, మరో వైపు ప్రతి విషయంలో అత్యంత జాగరూకతతో ఒక్కొక్క అడుగు ముందుకు వేసుకుంటూ, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మలచడానికి, తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. తన ఏడాది పాలనలో, సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో, అమలులో తన అపారమైన అనుభవాన్ని, ఉద్యమ నేపధ్యపు చిత్తశుద్ధిని జోడించి ముందుకు సాగుతున్నారు. రూపకల్పన చేసిన ప్రతి పథకం అమలుకు తన నిరంతర సమీక్షలతో పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నారు. తన మంత్రివర్గ సహచరులకు ఒక మార్గదర్శిగా వుంటూ, వారందరికి సంబంధిత శాఖల పథకాల అమలుకు సూచనలు సలహాలు ఇస్తూ ఎక్కడా ఏ లోటు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి బాటలోనే ఆయన సహచర మంత్రులు కూడా పథకాల అమలులో శాఖాధిపతులకు అవసరమైన నాయకత్వాన్ని సమకూరుస్తున్నారు. ఏడాది పాలనలో బంగారు తెలంగాణ సాధనకు బలమైన పునాదులు పడ్డాయి.

**బంగారు తెలంగాణ దిశగా అడుగులు**

తెలంగాణ దేశంలో కొత్త, 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ఆవిర్భవించింది. రాష్ట్ర శాసనసభలో మెజారిటీ సీట్లు సాధించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పార్టీ కె చంద్రశేఖరరావు ప్రథమ

# ఆకుపచ్చని తెలంగాణ దిశగా..

బంగారు తెలంగాణ స్వప్నం సాకార దిశగా మరో కీలకమైన అడుగు వేయడానికి ప్రభుత్వం సకల సన్నాహాలు చేసింది. కార్యాచరణకు రంగం తయారైంది. "తెలంగాణాకు హరిత హారం" అనే పేరుతో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రూపకల్పన చేసిన మరో ప్రజా యజ్ఞం, ప్రజలే కేంద్రంగా అమలు కానున్న చెట్లు నాటే బృహత్తర కార్యక్రమం, జులై నెల మూడున (3-7-2015 న) లాంఛనంగా ప్రారంభం కానుంది. తెలంగాణను ఓ హరిత హారంగా, ఓ ఆకుపచ్చ తోరణంగా మలిచే దిశగా ముఖ్యమంత్రి సరిగ్గా ఏడాది క్రితం ఈ పథకానికి ఆలోచన చేశారు. ఈ సంవత్సర కాలంగా తన ఆలోచన కార్యరూపం దాల్చడానికి ఎన్నో రీతులుగా ప్రణాళికలు రూపొందించుకుంటూ వస్తున్నారు. తెలంగాణ అంటే బీడు నేల కారాదని, పచ్చదనం కరువైన పీఠభూమి అనే అపప్రథ తొలగిపోవాలని ముఖ్యమంత్రి కోరిక. ఒకనాడు దట్టమైన అడవులు వున్న తెలంగాణలో ప్రస్తుతం వాటి విస్తీర్ణం తగ్గిపోతూ వస్తోంది. పచ్చదనంతో కళకళ లాడే రీతిలో అటవీ భూముల విస్తీర్ణం పెంచడం, పర్యావరణ సమతుల్యం కాపాడడం అనే ద్విముఖ లక్ష్యాలు హరిత హారంలో వున్నాయి. కృష్ణా, గోదావరి వంటి జీవనదులు తెలంగాణలో పారుతున్నప్పటికీ, ఈ ప్రాంత రైతులు ఇంకా వర్షాధార పంటలపైనే ఆధారపడుతున్నారు. అందుకే ఇక్కడ వర్షపాతం పెరగాలి. అది పెరగాలంటే చెట్ల పెంపకం ఒక్కటే తరుణోపాయం. కోతులు అడవుల్లోకి వాపస్ పోవాలన్నా, వానలు వాపస్ రావాలన్నా చెట్ల పెంపకం ఒక్కటే సరైన మార్గం.

అందుకే ఈ విషయంలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు హరిత హారం పథకానికి రూపకల్పన చేశారు. ఆయన స్వయంగా రూపొందించిన పథకాల్లో ఇది చాలా ముఖ్యమైంది. తెలంగాణ భౌగోళిక విస్తీర్ణంలో చెట్ల శాతాన్ని24 నుంచి 33 శాతానికి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా వచ్చే మూడేళ్లలో 230 కోట్ల మొక్కలు తెలంగాణ భూభాగంలో అదనంగా నాటాలనేది ఈ బృహత్తర కార్యక్రమ లక్ష్యం. ఇందులో హైదరాబాదు నగర అభివృద్ధి సంస్థ పరిధిలో 10 కోట్ల మొక్కలు నాటడంతో సహా, అటవీ యేతర భూముల్లో 130 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకుంది ప్రభుత్వం.

# ఆచి తూచి...అసలైన నిర్ణయం

తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరిన ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద, అనర్హులుగా ప్రకటించమని శాసన సభాపతికి, గవర్నర్‌కు విజ్ఞప్తులు చేశారు కొందరు ప్రతిపక్ష నాయకులు. తెలుగుదేశం పార్టీ టికెట్‌పై గెలిచి, రాష్ట్ర మంత్రివర్గంలో చేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజీనామాకు సంబంధించి, సమాచార హక్కు చట్టం కింద వివరాలను సేకరించి ఆ విషయాన్ని వివాదాస్పదం చేసే ప్రయత్నం కూడా జరిగింది. టిఆర్ఎస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్‌ను హైకోర్టు ఆదేశించిందని వార్తలొచ్చాయి. ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో జరిగిన వాదనల సందర్భంగా శాసన సభ సభాపతికి కూడా వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. గతంలో కూడా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నుంచి టీఆర్ఎస్ లోకి ఎమ్మెల్యేలు వెళ్లడాన్ని ఆక్షేపిస్తూ, వారు పార్టీ ఫిరాయింపు చట్టాన్ని ఉల్లంఘించినా స్పీకర్ ఎందుకు మిన్నకుండిపోయారనీ, వెంటనే సమాధానం చెప్పాలనీ హైకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను కోరారు. అలాగే ఎమ్మెల్సీల విషయంలో శాసనమండలి ఛైర్మన్ ను అనర్హతపై తేల్చి చెప్పాలని హైకోర్టు అంది.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి రాజ్యాంగపరమైన నియమ నిబంధనలున్నాయి. కాకపోతే, అవి ఎంత సక్రమంగా అమలుకు నోచుకుంటున్నాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. పోనీ, సత్ సాంప్రదాయాలే మన్నా నెలకొన్నాయంటే, అలా ఏ రాష్ట్రంలోను జరిగిన దాఖలాలు లేవు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనుగడ సాగించాలంటే, రాజ్యాంగ నియమ నిబంధనలకు అదనంగా, చిరకాలం గుర్తుంచుకునే సంప్రదాయాలు నెలకొనడం తప్పనిసరి. దాదాపు రాజకీయ పార్టీలన్నీ కూడా, వారి వారి రాజకీయ అనుకూలతలు–అననుకూలతల ఆధారంగా, నడచుకుంటారన్న అపవాదు అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుంది. ఫిరాయింపులను ప్రోత్సహించని పార్టీ బహుశా భారత దేశంలో ఏ ఒక్కటి కూడా లేదంటే అతిశయోక్తి కాదేమో! తప్పొప్పుల సంగతి వేరే విషయం.

అనర్హత విషయంలో నిర్ణయాధికారం పూర్తిగా సభాపతిదే. పదవ షెడ్యూల్ కింద పార్టీ ఫిరాయింపుల

# వ్యయం లేని వ్యవసాయం కావాలి

భారత దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో, వ్యవసాయానికి వేల సంవత్సరాల చరిత్ర వుంది. అనునిత్యం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రగతికి, విస్తరిస్తున్న ప్రపంచ మార్కెట్లకు, ప్రతిస్పందనగా, గత శతాబ్ది కాలంగా వ్యవసాయం గణనీయమైన మార్పులకు–చేర్పులకు గురవుతోంది. మానవ–సహజ వనరుల స్థానంలో యంత్రాలు, సింథటిక్ ఎరువులు, క్రిమిసంహారక మందులు చోటుచేసుకుంటున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం కారణాన పంట దిగుబడులు పెరిగినప్పటికీ, వాతావరణ సమతుల్యం దెబ్బ తినడం, ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితులు నెలకొనడం కూడా జరిగింది.

తెలంగాణ రాష్ట్రం గుండా రెండు ప్రధానమైన జీవ నదులు–కృష్ణా, గోదావరి–ప్రవహిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదలకు అవసరమైన ప్రధాన ప్రాజెక్టులు వీటి మీద నిర్మించాల్సిందే. ఈ నదులే కాకుండా, తుంగభద్ర, భీమా, దిండి, కిన్నెరసాని, మంజీరా, మానేరు, పెన్ గంగ, ప్రాణహిత, పెద్ద వాగు, తాలిపేరు లాంటి మరికొన్ని చిన్నా–పెద్దా నదులు కూడా తెలంగాణలో పారుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణం సమశీతోష్ణ స్థితి అనవచ్చు. మార్చ్ నెలలో మొదలయ్యే వేసవి, మే నెలలో తీవ్రంగా వుంటుంది. నైరుతీ రుతుపవనాల కారణంగా జూన్ నెలలో వర్షాలు కురవడం మొదలై సెప్టెంబర్ వరకూ కొనసాగుతాయి. ఈ వర్షాలకు తోడు తుఫాన్ల మూలంగా కూడా వానలు పడుతుంటాయి. రాష్ట్రంలో రకరకాల పంటలకు అనుకూలంగా వుండే భూములున్నాయి. ఇక ముఖ్యమైన పంట వరి. రెండో ప్రధాన పంట జొన్నలు. కందులు కూడా పండుతాయి. ప్రాజెక్టులు, నదులు, కాలువలు ఉన్న ప్రాంతాలలో వరి అధికంగా పండుతుంది. ఇవి కాక పెసర పంట, మొక్కజొన్న, నూనెగింజల ఉత్పత్తి, చెరుకు ఉత్పత్తి, మిరప పంట, పత్తి ఉత్పత్తి, పొగాకు, ఉల్లి సాగు కూడా రాష్ట్రంలో విస్తారంగా వుంది.

వ్యవసాయం మీద క్రమేపీ శ్రద్ధ తగ్గుతుండడంతో ఆ రంగం సంక్షోభం దిశగా పోతోంది. సేద్యానికి, దానికి అనుబంధంగా వుండే అనేక పనులను చేయడానికి కావాల్సిన వ్యక్తుల కొరత రోజు–రోజుకూ పెరిగిపోతోంది. వ్యవసాయ కూలీలు జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వలసపోవడం వల్ల, వ్యవసాయేతర

# క్రీమీలేయర్ : భావన, చరిత్ర

బీసీ రిజర్వేషన్ల అమలు ప్రక్రియలో భాగంగా, సంపన్న శ్రేణిని గుర్తించడానికి, క్రీమీలేయర్ సూత్రాన్ని పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, వెనుకబడిన తరగతులకు చెందిన కొందరు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, దీనికి సంబంధించిన పూర్వాపరాలను తెలుసుకోవాల్సిన అవసరం వుంది. మొట్టమొదటగా అందరూ తెలుసుకోవాల్సింది ఇదంతా కేవలం సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అమలు చేస్తున్నదనే విషయం. రిజర్వేషన్ కేటగిరీకి చెందిన కులాల వారిలో, సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత–సంపన్న శ్రేణికి చెంది, అభివృద్ధి పొందిన వారికి, అదే కులాలకు చెంది ఇంకా అన్ని విధాలా వెనుకబడి వున్నవారికి మధ్య వున్న భేదాన్ని ఎత్తి చూపేందుకు అనుసరించే పద్ధతిని క్రీమీ లేయర్ సూత్రంగా పిలుస్తున్నారు. నవంబర్ 2014 లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో, బీసీలలో క్రీమీ లేయర్ ఎవరు అనే విషయంలో, దీనికి సంబంధించి సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విధానాన్ని, తదనుగుణంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన పద్ధతిని యధాతథంగా మాత్రమే తెలంగాణ ప్రభుత్వం అనుసరించింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిబ్బంది–ఫిర్యాదులు–పింఛన్ల మంత్రిత్వ శాఖ నిర్ణయించిన ఆదాయ పరిమితి విధానాన్ని, దానిని ఆమోదించిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విధించిన పరిమితిని, తెలంగాణ ప్రభుత్వం కూడా అనుకరించింది. సంవత్సరానికి ఆరు లక్షల రూపాయల ఆదాయ పరిమితిని దాటిన వారిని మాత్రమే బీసీలలో క్రీమీలేయర్ కింద పరిగణించాలని ఆ నిర్ణయం సారాంశం. కాకపోతే, ఈ ఆదాయ పరిమితిని లెక్కించేటప్పుడు, వ్యవసాయ ఆదాయం మీద, ఉద్యోగ వర్గం వారి జీత భత్యాల మీద వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీసుకోకూడదని కూడా నిర్ణయించారు.

తార–తమ్యాలు, అంతరాలు లేని సమసమాజం ఏర్పడాలంటే, సామాజిక–ఆర్థిక అసమానతలు తక్షణం తొలగిపోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. రిజర్వేషన్ల అమలు వల్ల చేకూరే లాభాలు అసలు–సిసలైన అర్హత కలవారికి మాత్రమే చెందాలి అని పలువురి అభిప్రాయం. వీరికి నిజంగా లబ్ది చేకూరాలంటే, క్రీమీలేయర్ కు చెందిన బీసీలలోని సంపన్న శ్రేణి వారికి విద్యా సంస్థలలో కాని, ఉద్యోగ నియామకాలలో

# ఓటింగ్ విధానాన్ని మెరుగుపరచలేమా?

జీహెచ్ఎంసీ ఎన్నికల ఏర్పాట్లు సాగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా నామినేషన్ల ఘట్టం–ఉప సంహరణ ఘట్టం పూర్తయింది. పోటీలో వున్న అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. గ్రేటర్ పరిధిలో సుమారు 80 లక్షల మంది ఓటర్లుండవచ్చని, వీరికొరకు 7800 పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు సుమారు 3500 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు కూడా. వీటన్నింటికీ అయ్యే వ్యయం కూడా కోట్లల్లోనే వుండవచ్చు. పోటీ చేస్తున్న అభ్యర్థుల అధికారిక–అనధికారిక వ్యయంకూడా కోట్లలోనే వుండే అవకాశాలు కాదనలేం. నల్ల ధనం ఎంత ఖర్చు కానున్నదనేది ఎవరికీ అంతు చిక్కని విషయం. దీనిని కట్టడి చేయడానికి ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకున్నా, గత అనుభవాల నేపథ్యంలో పూర్తిగా నివారించడం కష్టమే. ఇందులో అన్ని రాజకీయ పార్టీలకు అంతో–ఇంతో పాత్ర వుంది. ఎవరినీ తప్పు పట్టడానికి వీల్లేని పరిస్థితి. దీనికంతటికీ ప్రధాన కారణం "సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ". ఈ సుదీర్ఘ ప్రక్రియ లేకుండా ఎన్నికలు జరిపించే ప్రయత్నాలు అప్పుడప్పుడు జరిగినా అవి ఫలించలేదు. ఇప్పుడు జరుగుతున్న జీహెచ్ఎంసీ ఎన్నికల విషయంలో కూడా సుదీర్ఘ ప్రక్రియను కుదించే సంస్కరణ దిశగా ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసింది కాని, న్యాయస్థానాలు అంగీకరించకపోవడంతో యధా ప్రకారం పాత పద్ధతినే అవలంబించాల్సి వచ్చింది. ప్రజాస్వామ్యం బలపడాలంటే, ఎన్నికలలో అవినీతి తొలగిపోవాలంటే, నల్ల ధనం ఖర్చు తగ్గాలంటే, ఎప్పుడో ఒకప్పుడు ఈ పద్ధతి మారక తప్పదు. సుదీర్ఘ ప్రక్రియను కుదించక తప్పదు.

సాధారణ ఎన్నికలకైనా, రాష్ట్ర శాసనసభ ఎన్నికలకైనా, స్థానిక సంస్థల ఎన్నికలకైనా, సంబంధిత ఎన్నికల అధికారి ఎన్నికల తేదీలు ప్రకటించడంతో మొత్తం ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఓటర్ల జాబితా ప్రకటించడం ఎన్నికల ప్రక్రియలో మరో ప్రధాన ఘట్టం. తేదీల ప్రకటనతోనే "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" అమల్లోకి వస్తుంది. ఈ బూచిని సాకుగా చూపించి, ప్రభుత్వం ప్రకటించి, అమలు చేయాలనుకున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆటంకం కలిగించడం మొదలవుతుంది. ఫలానా పార్టీ కోడ్ ఉల్లంఘించిందని

# గవర్నర్ ప్రసంగంపై గొడవ అనుచితం!

తెలంగాణ రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభల సభ్యులనుద్దేశించి ప్రసంగించిన రాష్ట్ర గవర్నర్ నరసింహన్, గడిచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలుచేసిన వివిధ పథకాల వివరాలు సభకి తెలియచేశారు. ఇలా చేయడం ఏ రాష్ట్రంలోనైనా ఆనవాయితీ ప్రకారం జరిగేదే. అలానే, సాంప్రదాయం ప్రకారం, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సీఎం చంద్రశేఖర రావు ప్రవేశ పెట్టడం, దానిపై చర్చ జరగడం, ఎప్పటి లాగానే శాసన సభ ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. ప్రతిపక్షాలు గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించాయి. ప్రభుత్వం రాసిచ్చిన దానినే గవర్నర్ చదివారని, టీఆరెస్ మేనిఫెస్టో లాగా వుందని తప్పుపట్టాయి. ఒకవైపు ప్రభుత్వాన్ని, మరోవైపు గవర్నర్ ను విమర్శించాయి ప్రతిపక్షాలు. ఇది మామూలుగా జరిగే విషయమే ఐనా, ప్రతిపక్షాల విమర్శలకు సీఎం స్పందించిన తీరు, భవిష్యత్ లో ఇలాంటి సందర్భాలలో విమర్శించే వారికి ఒక శాశ్వత జవాబు లాగా వుంటుందనాలి.

ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సీఎం మాట్లాడుతూ, చాలా స్పష్టంగా గవర్నర్ ప్రసంగం విషయంలో ఏం చేయాలి, ఎందుకు చేయాలి, ఆయనేం మాట్లాడాలి అనే విషయాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ....."గవర్నర్ ప్రసంగం, గవర్నమెంట్ రాసిచ్చిన స్క్రిప్ట్ లాగా, టీఆరెస్ మేనిఫెస్టో లాగా, టీఆరెస్ కరపత్రం లాగా వుందని చాలా మంది ప్రతిపక్ష శాసన సభ సభ్యులు, మాట్లాడారు. ఇది మనల్ని మనమే అగౌరవ పరుచుకోవడం, అపహాస్యం చేసుకోవడం లాంటిది. డెఫినిట్‌గా గవర్నమెంట్ రాసిచ్చిన స్క్రిప్ట్ మాత్రమే గవర్నర్ చదువుతారు. చదివి తీరాలి. ఒక్క పదాన్ని కూడా అటు–ఇటు చదవడానికి గవర్నర్ కు అధికారం లేదు. రాజ్యాంగ అధినేతగా గవర్నర్ మంత్రి మండలికి ప్రాతినిధ్యం వహిస్తారు. రాష్ట్ర స్థాయిలో గవర్నర్, కేంద్ర స్థాయిలో రాష్ట్రపతి సంబంధిత కాబినెట్ ఆమోదించిన స్క్రిప్ట్ నే ఉభయ సభల్లో చదవాలి. ఈ విషయం కాబినెట్ మంత్రులుగా పనిచేసిన కొందరు ప్రతిపక్ష శాసన సభ సభ్యులకు తెలిసిన విషయమే. ప్రతి సారీ గవర్నర్ ఉపన్యాసాన్ని కాబినెట్ ఆమోదం కోసం, దీనికొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంత్రి

# భూ పరిపాలనలో సంస్కరణలు

తెలంగాణ రాష్ట్రంలోని అసైన్డు భూముల సమగ్ర పరిశీలన, అంచనా, ధృవీకరణ, తప్పొప్పుల సవరణ, అవసరమైన మార్పులు-చేర్పులు, తగు విధంగా వీటన్నింటి అనుసంధానం, తదితర సంబంధిత అంశాలను బేరీజు వేసి, ఆ మొత్తం భూమిని ఒక క్రమ పద్ధతిలో వినియోగంలోకి తేవడం అనే విషయం, ఆద్యతన భవిష్యత్ లో, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలలో అత్యంత ముఖ్యమైందిగా కాబోతున్నది. ఇదే ప్రధాన ఎజెండాగా, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, భూ పరిపాలనలో నూతన ఒరవడులతో, సంస్కరణలతో ముందుకు సాగడానికి జిల్లా కలెక్టర్లు సన్నద్ధమౌతున్నారు. మే నెల చివరివారంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల, జాయింట్ కలెక్టర్ల సమావేశంలో భూ పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, లక్షలాది మంది నిరుపేద రైతులు, ప్రధానంగా దళితులు లబ్ది పొందడానికి, అనేక దీర్ఘకాలిక ప్రయోజన చర్యలను ప్రకటించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పెన్షన్లు, సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన-నిర్మాణ పనుల లాగానే భూ పరిపాలనా సంస్కరణలు కూడా బంగారు తెలంగాణకు బాటలు వేస్తాయి.

తెలంగాణలో సుమారు ఎనబై శాతం పైగా వ్యవసాయ భూమి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన చిన్న-సన్నకారు రైతులకు చెందిందే. భూ పరిపాలన లేదా రెవెన్యూ పరిపాలన అనాదిగా ఆచరణలో వున్న విషయం తెల్సిందే. ఇందులో భాగంగా గ్రామం ప్రాథమిక యూనిట్‌గా భూమికి సంబంధించిన వ్యవహారాల పర్యవేక్షణ వుంటుంది. శతాబ్దాలుగా, మానవ సమాజంలో, సొంత భూమిని కలిగి వుండడం ఒక హక్కుగా భావించడం వ్యవసాయాధారిత దేశాలన్నింటిలో పరిపాటే. ప్రప్రథమ కమ్యూనిస్ట్ దేశం సోవియట్ యూనియన్ లో మొదట్లో యావత్ భూమిని జాతీయం చేసినప్పటికీ, కొద్ది కాలం తరువాత, లెనిన్ ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న నూతన ఆర్థిక విధానం దరిమిలా, తిరిగి వ్యవసాయ భూమిలో చాలా భాగం ప్రైవేట్ ఆసాముల పరం చేయడం జరిగింది. దీనర్థం, ఏ దేశంలోనైనా భూమిపై హక్కు అంత తొందరగా వదులుకోవడం కష్టం అని. మరో విధంగా చెప్పాలంటే, భూమి-దానిపై హక్కు భుక్తం అనేది

# అంతర్రాష్ట్ర జల ఒప్పందాల్లో నూతన ఒరవడి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మహారాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మూడు అంతర్ రాష్ట్ర జల ఒప్పందాలపై 2016 ఆగష్టు 23న సంతకాలు చేయడంతో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లయింది. పెన్ గంగ, ప్రాణహిత, గోదావరి నదులపై, చనాఖా–కోరటా, తుమ్మిడిహట్టి, మేడిగడ్డ ప్రాజెక్టుల వద్ద బారేజీల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ప్రాణహిత పై తుమ్మిడిహట్టి బారేజీ ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో 148 మీటర్ల సామర్థ్యం కలిగిన పూర్తిస్థాయి రిజర్వాయరు, కరీంనరగ్ జిల్లాలో మేడిగడ్డ వద్ద గోధావరి నదిపై 100 మీటర్ల సామర్థ్యం కలిగిన పూర్తి నీటి స్థాయి రిజర్వాయరు, ఆదిలాబాద్ జిల్లాలో పెన్ గంగ నదిపై చనాఖా–కోరటా రిజర్వాయరు వల్ల 213 మీటర్ల పూర్తి స్థాయి రిజర్వాయరు నిర్మాణం కానున్నాయి. ఒప్పందంలో భాగంగానే, మేడిగడ్డ వద్ద నిర్మించనున్న రిజర్వాయర్ ఎత్తును మరో మీటరు ఎత్తుకు పెంచే అవకాశాన్ని, అవసరాన్ని– ఆవశ్యకతను పట్టి పరిశీలించాలని నిర్ణయించారు. ఈ మూడు రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యం 1.8 టిఎంసీలు, 16.17 టిఎంసీలు, 0.85 టిఎంసిలు. గోదావరి నీటి నుండి తెలంగాణాకు కేటాయించిన 950 టిఎంసీల నీటి నుండి 200 టిఎంసీల నీటిని వినియోగించుకునే విధంగా రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుంది. ఈ బ్యారేజీల ద్వారా రాష్ట్రంలో రమారమి 40 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు వెసులు బాటు కలుగుతుంది. చారిత్రాత్మకమైన ఈ ఒప్పందాల ద్వారా ప్రధానంగా ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాకు గణనీయంగా లాభం కలుగుతుంది.

తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల నేతృత్వంలో మార్చి 8, 2016న గోదావరి ప్రాజెక్టులపై అంతర్ రాష్ట్ర నీటి బోర్డును ఏర్పాటు చేసే అంశంపై అవగాహన పత్రాలపై సంతకాలు జరిగిన నాడే మొన్న జరిగిన ఒప్పందాలకు బీజం పడింది. తద్వారా దశాబ్దాల కాలంగా బారేజీల నిర్మాణం విషయంలో చోటుచేసుకున్న అనవసర జాప్యానికి, అంతర్ రాష్ట్ర జల వివాదానికి తెరపడి, గోదావరి తదితర ఉప నదుల జల వినియోగానికి శ్రీకారం చుట్టబడింది. ఈ ఒప్పందాలను ఒక చారిత్రాత్మక ఘట్టంగా, కేంద్ర ప్రభుత్వం జోక్యం లేకుండా,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Idi+Suparipalana+51+Nelala+KCR+Prabhutvam**

* * *